## కూటమి ప్రభుత్వంలో కరెంటు చార్జీలు

# బాదుడే బాదుడు

- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే 27న వైసీపీ ర్యాలీ
- వైసీపీ నేతలు మహమ్మద్ వసీం, వాసంతి సాహిత్య, సైపుల్ల బేగ్



**అనంతపురం. డిసెంబర్ 25 నవభూమి** ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచము పెంచము అంటూ పదేపదే చెప్పి ఇప్పుడేమో బాదుతున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, సైకిల్లో బేగ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని వైసీపీ నేతలు వసీం, వాసంతి, సైపుల్ల బేగ్ కలసి సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ 6 నెలల కూటమి పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు.ఎన్నికల ముందు విద్యుత్ చార్జీల పెంచం అని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు.పేద మధ్య తరగతి వర్గాలకు పెంచిన విద్యుత్ చార్జీలు పెనుభారంగా మారాయన్నారు.అంతేకాకుండా సూపర్ సిక్స్ హామీలు పట్టించుకోలేదన్నారు.గతంలో ప్రతిపక్ష నేత హెూదాలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర లో మా నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు చూసి చలించి ఇచ్చిన ప్రతి హామీలను అధికారంలోకి వచ్చిన నాటి నుండే అమలు చేశారని,సంక్షేమ క్యాలెండర్ పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో నగదు జమచేశారన్నారు.కూటమి నేతలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు చూసి జగన్ కంటే ఎక్కువ ఇస్తారని ఓట్లు వేశారని నేడు ప్రజలంతా సూపర్ సిక్స్ అమలు కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కూటమి నేతలు హామీలను ఆమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు దౌర్జన్యాలు కక్ష సాధింపులు చేస్తున్నారని విమర్శించారు. మొన్నటి కడప నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో కడప ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు అంతా చూశారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ కేసులు పెడుతున్నారని కేసులకు ఎవరూ బయపడరని,మొన్నటి వైసీపీ రైతు ర్యాలీ విజయవంతం చేసిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి, పోలవరం పేరిట మభ్యపెడుతున్నారని,సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన విద్యుత్ చార్జీల పెంపుపై 27న అన్ని నియోజకవర్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా అనంతపురం నగరంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పాతురు బ్రహ్మంగారి గుడి నుండి పవర్ ఆఫీస్ వరకు జరుగు ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ వాసంతి సాహత్య మాట్లాడుతూ ఆరు నెలల కూటమి పాలనలో రాక్షష పాలన,మోసపు పాలన కొనసాగుతోందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు కు మొదటి నుండి మ్యానిఫెస్టో అంటే గౌరవం లేదని టిస్యూ పేపర్ లా మ్యానిఫెస్టోను వాడుకున్నారన్నారు.ప్రతిపక్షం లో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పి నేడు ఆమలు చేస్తున్నారని విమర్శించారు. తమ అధినేత వైఎస్ జగన్ ఎప్పుడు ప్రజల పక్షమే ఉంటారని అందులో భాగంగానే విద్యుత్ భారం ప్రజలపై తగ్గించేందుకు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారన్నారు.సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజమని 6 నెలల పాలనలో ఒక్క హామీని అమలు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.హామీలపై ప్రశ్నిస్తే ఆర్థిక పరిస్థితి బాగాలేదు అంటున్నారని,40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుకు హామీలు ఇచ్చినప్పుడు తెలియదా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అని ప్రశ్నించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కమిటీలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ప్రజలు గత పాలనకు ప్రస్తుత పాలనకు తేడా గమనించాలని ఆయన సూచించారు.








## వర్షాలతో నేల వాలిన

# వరి పంట



**బల్లికురవ, నవభూమి** గత రెండు రోజుల నుంచి అల్పపీడన ప్ర భావంతో కురుస్తున్న చెదురు మదురు వర్షాలతో కోత దశలో ఉన్న వరి పంట నేల కొరిగింది. ఇప్పుడు భారీ వర్షాలు పడితే పడి పోయిన పంటకు తీవ్ర నష్టం అని రైతులు ఆందోళన చెందుతున్నారు. బల్లికురవ మండలంలోని వల్లాపల్లి, కొమ్మినేనివారిపాలెం, వైదన, ఎస్ఎల్ గుడిపాడు, అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంట కోత దశకు వచ్చిం ది. వర్షాలు లేకుంటే పంట నూర్పిడి చేసేందుకు రైతులు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో వరి పంట మోను బరువు చి న్న పాటి వర్షానికే కింద పడిపోతుందని రైతులు తెలిపారు. కొందరు రైతులు వరి కో త కోయగా ఓదెలు పొలంలో ఉన్నాయని రైతులు తెలిపారు. మబ్బులతో వాతావరణంలో మార్పుతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలావుంటే చేతికి అందే పంట నేల పాలవుతుందని రైతులు తెలిపారు. కొందరు రైతులు వర్షాలు తగ్గితే వరి కోతల కోసేందుకు సిద్ధం అవుతున్నారు.

## భారత రాజ్యాంగమే అత్యుత్తమమైనది



## పోతునూరు చర్చిల్లో చింతామనేని ఆదేశాలతో క్రిస్మస్ కేక్ అరటి గెలలు పంపిణీ చేసిన టిడిపి నేతలు

### పలు చర్చిల్లో క్రిస్మస్ కేకలను అందించిన పోతునూరు టిడిపి నేతలు







**దెందులూరు డిసెంబర్ 25 నవభూమి** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన పోతునూరు గ్రామ పరిధిలో ఆర్.సి.యం చర్చిలో రెవరెండ్ ఫాదర్ జోసఫ్ తంబి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో దెందులూరు నియోజకవర్గ టిడిపి కస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి. మండల బీసీ సెల్ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు. పోతునూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు . తెలుగు యువత నాయకులు జక్కుల ఆశాబాబు. రై సంఘం మండల అధ్యక్షులు గండి రాజా. దళిత సంఘం నాయకులు మద్దాల రంగారావు. గంజి సురేష్. నిట్టా సురేష్ తదితరులతో కలిసి పోతునూరు ఆర్సిఎం రెవరెండ్ ఫారం జోసెఫ్ తంబికి కేకులు అరటిపండ్లు గెలలు అందించి టిడిపి నేతలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోతునూరు గ్రామంలోని సి ఎస్ ఐ చర్చిలో పాస్టర్ ఆర్ ప్రకాష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పోతునూరు టిడిపి నాయకులు క్రిస్మస్ కేకులు కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



### చర్చిల్లో చింతామనేని ఆదేశాలతో క్రిస్మస్ కేకులు

# పంపిణీ చేసిన టిడిపి నేతలు

- గోపన్నపాలెం గాలాయి గూడెం అక్కిరెడ్డిగూడెం, వేగవరం, మసీదుపాడు
- పలు చర్చిల్లో కేకులు అందించిన మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్





**దెందులూరు డిసెంబర్ 25 నవభూమి** క్రిస్మస్ సందర్భంగా అందరి జీవితాల్లో వెలుగు రావాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ యేసుక్రీస్తు అన్ని కష్టాలను తీర్చాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గంలో ప్రజలందరికీ క్రిస్మస్ కేకులు అరటి గెలలను అందించారని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా గోపన్న పాలెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింత సుబ్బారావు. టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. ప్రభుత్వం వ్యాయామ విద్య కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పూజారి శ్రీనివాసరావు. తెలుగు యువత నాయకుడు బొర్ర చందు. బజారు గణేషు. టిడిపి నేత మాజీ ఎంపీటీసీ కోలాంటి భవాని ప్రసాద్. జనసేన నాయకుడు గోపన్నపాలెం గ్రామం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. టిడిపి నేతలతో కలిసి మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ పలు చర్చలకు క్రిస్మస్ కానుకగా కేకులను అందజేశారు. తదితరులతో కలిసి మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన గాలాయగూడెం అక్కిరెడ్డిగూడెం. గ్రామ పరిధిలో ఆర్.సి.యం చర్చిలో రెవరెండ్ ఫాదర్ ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెన్నమనేని రాజా. తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్. పూజారి రాజశేఖర్. జనసేన నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు. పూజారి సీతారాం. అక్కల ఉమా. నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు. మేక నాగన్న. జోగి మణికంఠ. దోరేపల్లి లక్ష్మణరావు. ఉప్పాటి మహేష్. పూజారి దుర్గారావు. టిడిపి నాయకులు దయానందరాజు తదితరులతో కలిసి గాలాయగూడెంలోని ఆర్సిఎం రెవరెండ్








ఫాదర్ పాస్టర్లకు చర్చిలకు కేకులు అందించి టిడిపి నేతలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సానిగూడెం గ్రామంలో గ్రామంలో గ్రామం మాజీ సర్పంచ్ . సాగునీటి వినియోగాదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు. మరో సాగునీటి వినియోగదారుల సంఘం సంఘం ప్రెసిడెంట్. కూరంశెట్టి శ్రీనివాసరావు . ఆర్.సి.యం మరియు పలు సి ఎస్ ఐ చర్చిలో ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సాని గూడెం నాయకులు క్రిస్మస్ కేకులు కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### అక్కిరెడ్డిగూడెం వాలీబాల్ టీంకు

# రూ 15000 ప్రైజ్ మనీ అందజేత

- ప్రైజ్ మనీ అందించిన మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్

**దెందులూరు. డిసెంబర్ 25 నవభూమి** క్రీడాకారులు గెలపు ఓటమిలను సమానంగా స్వీకరించి క్రీడల్లో మెలికువలు తెలుసుకుంటూ ముందుకు సాగాలని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. అక్కిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్. గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు. నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం వాలీబాల్ టీంలో అత్యంత ప్రతిభ కనబరిచిన టీంకు రూ 15,000 రూపాయల ప్రైజ్ మనీని మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ టిడిపి నాయకులతో కలసి అందజేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెన్నమనేని రాజా. సానిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్. పూజారి రాజశేఖర్. జనసేన నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు. పూజారి సీతారాం. అక్కల ఉమా. నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు. మేక నాగన్న. జోగి మణికంఠ. దోరేపల్లి లక్ష్మణరావు. ఉప్పాటి మహేష్. పూజారి దుర్గారావు. టిడిపి నాయకులు దయానంద రాజు. ఉన్నారు



## కొవ్వలి రక్షణ సైన్యం (సాల్వేషన్ ఆర్మీ) చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**దెందులూరు డిసెంబర్ 25 నవభూమి** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా కొవ్వలి గ్రామంలో (రక్షణ సైన్యం) సాల్వేషన్ ఆర్మీ చర్చిలో సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి క్రైస్తవులు పెద్ద ఎత్తున క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రక్షణ సైన్యం కోర్ ఆఫీసర్ సుబ్బారావు ఏసు జననం క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు కొవ్వలి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గాలాయగూడెంలో ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజీపేయి జన్మదిన వేడుకలు

### మండల భాజపా అధ్యక్షుడు బుజ్జి గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన వాజపేయి జన్మదిన వేడుకలు

**దెందులూరు డిసెంబర్ 25 నవభూమి** దేశంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమంతో పాటుగా జాతీయ రహదారుల విస్తీర్ణంతోపాటు పేదల కోసం హిందువుల అన్ని మతాలు సంక్షేమం కోసం కృషి చేసిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు. భారతరత్న మాజీ దేశ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి చేసిన సంక్షేమ పథకాలు సేవలు ప్రజలు మరువలేరని దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్ అన్నారు. గురువారం దెందులూరు మండలం గాలాయి గూడెం, అక్కిరెడ్డిగూడెం, సానిగూడెం, గోపన్నపాలెం గ్రామాల పరిధిలో స్వర్గీయ మాజీ దేశ ప్రధాని అటల్ బీహార్ వాజీపేయి జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్. ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గుజ్జుల బాబురావు. యువ మోర్చా దెందులూరు మండల అధ్యక్షులు తోట ఆంజనేయులు. భాజపా నాయకులతో కలిసి వాజిపేయి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగమే అత్యుత్తమమైనది

◆ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రం దహనం



**అమలాపురం (నవభూమి)** భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలనకు భారత రాజ్యాంగమే అత్యుత్తమమైనదని ఆ రాజ్యాంగంలోనే ప్రజలందరూ నడుచుకుంటున్నారని కానీ నేటి పాలకులు రాజ్యంగానికి తూట్లు పొడిచి మను అధర్మ శాస్త్రాన్ని చాప కింద నీరులా అమలు చేస్తున్నారని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని భారత రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యదర్శి డిబి లోక్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేక అసమానతలకు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకు మూఢనమ్మకాలకు కారణమైన మనుధర్మ శాస్త్రాన్ని పార్లమెంటులో దహనం చేసిన రోజు పురస్కరించుకొని బుధవారం సాయంత్రం అమలాపురం గడియార స్తంభం సెంటర్లో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేశారు ఈ సందర్భంగా డీబీలోక్ మాట్లాడుతూ మంటగలిపి నవభారత రాజ్యాంగం రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాడని రాజ్యాంగంలో సూచించబడిన చట్టాలు అమలు చేయకుండా నేటి ప్రభుత్వాలు మనుధర్మ శాస్త్రాన్ని మరలా తీసుకువచ్చేలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు మునుగు ధర్మ శాస్త్రం ప్రజలందరినీ సమానంగా చూడకుండా అంతరాలు సృష్టిస్తుందని అబూత కల్పనలు ప్రచారం చేస్తుందని కావున ఆ మనుధర్మ శాస్త్రం భారతదేశ ముందుకు పోవడానికి అడ్డుపడుతుందని దానిని మంటల్లో కలపాలని అన్నారు రాజ్యాంగం ప్రకారమే దేశంలో ప్రజాస్వామ్య పరిపాలన జరగాలని ఆకాంక్షించారు రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు మాల మహానాడు నాయకులు పెయ్యల శ్రీనివాసరావు పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు ములపర్తి సత్యనారాయణ కాశి రాంబోది కటికదళ సత్యనారాయణ దాసరి చిరంజీవి కాశి వెంకట్రావు నాగబత్తుల నరసింహామూర్తి ముత్తబత్తుల శ్రీనివాసరావు జంగా రాజేంద్ర కుమార్ నాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి ఘన

# నివాళులు అర్పించిన బిజెపి నేతలు

**నెల్లూరు,డిసెంబర్ 25,(నవభూమి)::** దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చిలకపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని విఆర్సీ సెంటర్ దగ్గర దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మరపురాని నేత,మహా నాయకుడు అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. ఆయన అద్భుతమైన నాయకత్వంతో భారతదేశాన్ని గర్వించే దేశంగా మార్చారనీ,కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా కవి,పాత్రికేయుడిగా కూడా తన ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. పలువురు ప్రముఖులు ఆయన సేవలను



కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి,జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి ముసునూరు సుబ్బారావు,బిజెపి సీనియర్ నాయకులు నారాయణరెడ్డి,మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఘంటా విజయ్ శ్రీ,కిరణ్, సత్యనారాయణ,అలాగరాజా,హరి,పాల్గొన్నారు.

# మానవాళి పాప పరిహారం కోసమే క్రీస్తు జననం

**పుల్లల చెరువు,డిసెంబర్ 25 నవభూమి** సర్వ మానవాళి పాప పరిహారం కోసం యేసుక్రీస్తు మానవ రూపంలో జన్మించాడని ఇమ్మానియేల్ తెలుగు బాప్టిస్ట్ పాస్టర్ రెవరెండ్ ఆనందరావు చర్చి అన్నారు. మండలకేంద్రమైన పుల్లలచెరువు లోని బాప్టిస్ట్ చర్చి,సిడబ్ల్యుపిసి,హోసన్నా మందిరం,క్రిస్టియన్ అసెంబ్లీ మందిరం తో పాటు,మాండలంలోని అన్ని చర్చిలు,ప్రార్థనా



మందిరాల్లో ఫాస్టర్లు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యరావు మాట్లాడుతూ,క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. క్రీస్తు చూపిన ప్రేమ,కరుణ,త్యాగం ఇతరులపై చూపాలన్నారు. కేకు కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వృద్ధులు,వితంతువుల కు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.



# దెందులూరులో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు







**దెందులూరు డిసెంబర్ 25 నవభూమి** క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో గ్రామ గ్రామాన ఆర్.సి.యం సాల్వేషన్ ఆర్మీ మన్న ఐసిఎం సీఎస్ఐ పెంతుకోస్తు ట్రూలైట్ చర్చితో పాటు అన్ని చర్చిలో జరిగాయి. దెందులూరు గౌడ వీధిలోని మిలీనియం సాల్వేషన్ ఆర్మీ చర్చిలో కోర్ ఆఫీసర్ కాకి రమణయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకును కట్ చేశారు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చర్చి స్థలదాత పల్లె యోహాను చంద్రహాస హర్షవర్ధన్ మనవరాలు బెనిత గౌతమి చంద్ర ప్రత్యేక నృత్య ప్రదర్శన చేసి సంఘస్తులను అలరించింది. కోర్ ఆఫీసర్ సంఘస్తులు నృత్య ప్రదర్శన చేసిన బెనిత గౌతమి చంద్రాలను క్రైస్తవ సంఘస్తులు ఘనంగా అభినందించి సన్మానించారు

# జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఏ.ఆర్ అదనపు ఎస్పీ

**అనంతపురం డిసెంబర్ 25 నవభూమి** జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈ వేడుకలకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ప్రసంగించారు. ఏసు క్రీస్తు ప్రేమకు ప్రతిరూపమన్నారు. ఆయన ప్రేమతో ప్రపంచాన్ని జయించాడన్నారు. ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా చేసుకోవాలని సూచించారు. ఇతరుల పట్ల ప్రేమతో స్నేహభావంగా ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా సేవాభావం, ప్రేమ, మానవత్వం కలిగి ఉండి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, చర్చి ఫాదర్ వినోద్ కుమార్ , ఆర్ ఐ లు రాముడు, బాబు, పోలీసు అధికారుల సంఘం ర కార్యకర్గసభ్యులు జాఫర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , శ్రీనివాసులునాయుడు, నాగరాజు, మసూద్ వలీ, తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు చార్జీలు పెంపుపై వైస్సార్సీపీ పోరుబాట

## ◆ అనంతపురం జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్

**అనంతపురం డిసెంబర్ 25 నవభూమి** అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన అంటే శుక్రవారం ఉదయం 10 గం లకు జరుగు , అనంతపురం నగరంలో, జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జరగబోవువంటి కరెంటు చార్జీలో బాదుడుపై "వైఎస్ఆర్సిపి విద్యుత్ పోరుబాట " లో నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరినారు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లోనే కరెంట్ చార్జీల రూపంలో ఏకంగా 15485 కోట్ల భారాన్ని ప్రజల పైన మోపినారని ఈ భారాన్ని వెంటనేఉపసంహరించు కోవాలన్నారు . రిజ్వాన్ మాట్లాడుతూ ఎన్నికల హామీ నేపథ్యంలో చంద్రబాబునాయుడు, కూటమి నేతలు రాబోయే ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచబోము అని దొంగ హామీలు ఇచ్చి ఈరోజు వేలకోట్లు ప్రజల పైన భారం మోపడం అన్యాయమని ఆయన తెలిపారు. ఆనాడు రాజశేఖర రెడ్డి ఉచిత కరెంటు ఇస్తే కరెంటు తీగల పైన బట్టలు ఆరేసుకోవడానికి ఉపయోగపడతాయని చెప్పిన చంద్రబాబు నాయుడు విషయాన్ని గుర్తు చేశారు.వైయస్సార్ తనయుడు అయినటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 200 యూనిట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత కలిగిన కరెంటు ఇవ్వడం జరిగినది. అదే విధంగా నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు సెలూన్ షాపులకు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగినది. రాయితీలతో పరిశ్రమలకు కరెంటు ఇవ్వడం జరిగింది .పెరిగిన విద్యుత్ చార్జీలతో సామాన్య ప్రజలే కాకుండా కుటీర మధ్య తరగతి పరిశ్రమలో నష్టపోయే అవకాశం కచ్చితంగా ఉంది.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అన్ని తరగతుల ప్రజలు ఇబ్బంది లకు గురవుతున్నారు. అన్ని రకాల సరుకులధరలు ఆకాశానికి అంటుతున్నాయి. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి ఈరోజు పిల్లలకు అమ్మ ఒడి,ఫీజు రియంబర్స్మెంట్ , ఆడవారికి ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా నీరుగాల్సిన పరిస్థితి. కూటమి ప్రభుత్వము వచ్చిన



ఆరు నెలలలోనే 85 వేల కోట్ల అప్పు తెచ్చిన ఘనత ఒక చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వము చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్సీపీ పార్టీ మీద ఉన్నది. అందులో భాగంగా అనంతపురం నియోజక వర్గానికి సంబంధించి 27వ తేదీ ఉదయము 10 గంటలకి పాత ఊర్లోని బ్రహ్మంగారి గుడి దగ్గర నుంచి నిరసన ర్యాలీ ప్రారంభమవుతుంది .ఈ ర్యాలీ లో ప్రజలు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కళ్ళు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరడం జరిగినది.

# ఘనంగా క్రిస్మస్ పండుగ



**చీరాల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) :** చర్చిల్లో క్రిస్మస్ ప్రార్థనలు, సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, లిడ్క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, బాపట్ల పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలు చర్చిల వద్ద వెలసిన చిరు దరుకాణాలతో రద్దీ ఏర్పడింది. పలుచోట్ల కేక్ కటింగ్‌లు జరిగాయి.చీరాలటౌన్ : చీరాల పట్టణం, గ్రా మీణ ప్రాంతాల్లోని చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా మత బోధకులు ప్రార్థనలు ని ర్వహించారు. క్రైస్తవులు పాల్గొని క్రీస్తుని ఆరాధించారు. క్యాండిల్ సర్వీసు చే శారు. చిన్నారులు క్రీస్తు పుట్టుక నాటికతో పాటు పలు గానాలతో ఏసుని ఘనపరిచారు.అద్దంకి : క్రిస్మస్ సందర్భంగా బుధవారం అద్దంకి పట్టణంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని పసుమర్తిపాలెం, కట్టకిందపాలెం, బెరకానగర్, సంజీవనగర్, ఎన్టీఆర్‌నగర్, గరటయ్యకాలనీ, రామ్‌నగర్, ఎల్‌ఈఎఫ్ నగర్, మొండితోకపాలెం తదితర ప్రాంతాలలో ఉన్న చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. స్థానిక క్రిస్టియన్‌లు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. కేక్‌ను కట్ చేసి పంచారు. మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.బల్లికురవ : మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ పండగను క్రిస్టియన్‌లు ఆనందంగా జరుపుకున్నారు. చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో కుటుంబమంతా పాల్గొన్నారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పా త మల్లాయపాలెంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. వ ల్లాపల్లి, కొణిదెన, చెన్నుపల్లి, ఉప్పుమాగులూరు, గుంటుపల్లి, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, కొప్పెరపాడు, వైదన, గంగపాలెం, గొర్రెపాడుచ కూకట్లపల్లి, వెలమవారిపాలెం, కొ త్తూరు, కొప్పెరపాలెం గ్రామా ల్లో చర్చిలను లైటింగ్, పూలతో అలంకరించారు.పంగులూరు : గ్రామాల్లో విద్యుత్ లైటింగ్ స్టార్‌లు ఆకర్షణగా నిలిచాయి. పంగులూరు, ఇంకొల్లు ప్రధా న రహదారిలో ఆరికట్లవారిపాలెం వద్ద క్రిస్మస్ సంద ర్భంగా ఏర్పాటు చేసిన ప్రవేశ ద్వారం ప్రత్యేకతను సంతరించుకుంది. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.పర్చూరు : క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలతో క్రీస్తు జననానికి స్వాగతం పలికారు. లూథర్ చర్చిలో రెవరెండ్ జోసఫ్ కేరీ సువార్తను విన్పించారు. నాగులపాలెంతోపాటు అ న్ని చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. నాగులపాలెం



లూథరన్ చర్చ్ ప్రాంగణంలో స్వామి, మేరీ రోజ్ దంపతులు 100 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.మార్టూరు : క్రిస్మస్ పండుగను వేడుకగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధ వారం తెల్లవారే వరకూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చి అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



# గవర్నర్ పదవి పట్ల మండల భాజపా అధ్యక్షుడు గోపాల్ హర్షం





**దెందులూరు .డిసెంబర్ 25 నవభూమి** బిజెపి సీనియర్ నేత. భారతీయ జనతా పార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్న. చేసిన కంభం హరిబాబుకు ఒడిస్సా గవర్నర్ గా నియమించడం పట్ల బిజెపి దెందులూరు మండలం అధ్యక్షులు మందూరి బుజ్జి గోపాల్ హర్షం వ్యక్తం చేశారు . గురువారం గాలయగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ బిజెపిలో నిబద్ధత క్రమశిక్షణ పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేసిన హరిబాబు సేవలు గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు. గవర్నర్ పదవి ఇచ్చిన బిజెపి కేంద్ర నాయకత్వానికి గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి శ్రేణులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గుజ్జుల బాబురావు. భాజపా యువ మోర్చా మండల అధ్యక్షులు తోట ఆంజనేయులు భాజపా నాయకులు ఉన్నారు

# సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు

## క్రిస్మస్ వేడుకుల సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## పలుచర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## అర్బన్ నియోజకవర్గ ప్రజలపై యేసు కృప ఉండాలని ఆకాంక్ష



**అనంతపురం డిసెంబర్ 25 నవభూమి** సర్వమానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త యేసు క్రీస్తు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సప్తగిరి సర్కిల్ లోని ఎస్ఐయూ, జీసెస్ నగర్ లోని హెర్మోన్, సి ఎస్ ఐ హెూలీ ట్రినిటీ చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. పాస్టర్ల ఆయన్ని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లను, క్రిస్టియన్ సోదరులను ప్రత్యేకంగా కలిసి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చని యేసుక్రీస్తు చూపించారన్నారు. కర్తవ్యం, ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగం ప్రతి ఒక్కరిలో అలవరుచుకోవాలన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలందరికీ ఏసుక్రీస్తు ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, ఆర్యవైశ్య సంఘం నాయకుడు తాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ వీడియోలపై హైదరాబాద్ పోలీసుల వార్నింగ్

**నవభూమి** :అల్లు అర్జున్ ఎపిసోడ్‌లో ఫేక్ వీడియోలపై పోలీసుల వార్నింగ్.వాస్తవాలను వీడియో రూపంలో ఇప్పటికే ప్రజల ముందుంచాం- హైదరాబాద్ పోలీసు.ఎవరైనా ఫేక్ వీడియోలు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు.ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో ఐదో రోజుకి చేరుకున్న భవాని దీక్ష విరమణ.ఆఖరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భవానీలు.పూర్ణాహుతితో పరిసమాప్తమైన భవాని దీక్ష విరమణ.

# 27న కరెంటుచార్జీల బాదుడుపై నిర్వహించనున్న పోరు బాటను జయప్రదం చేద్దాం

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి





**అనంతపురం డిసెంబర్ 25 నవభూమి** జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పోస్టరును రాప్తాడు నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వైయస్సార్ సిపి పోరుబాట కార్యక్రమంకు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరిస్తూ నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలకు నాయకులకు,కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు మాజీ ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తి అయిందని ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా అమలు పరచలేదని ఒక్క పెన్షన్ తప్ప మిగతా పథకాలు అందడం లేదని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలను ఆరు నెలల లోపల అమలు చేస్తామని చెప్పి ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచనని బహిరంగంగా చంద్రబాబు చెప్పడం జరిగిందని ప్రస్తుతం ఆయన మాటపరిచి 15 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపారు అన్నారు. కాబట్టి వైసిపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడుతున్నామని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు:కలెక్టర్ విజయ్ కృష్ణన్

**మాడుగుల డిసెంబర్ 25 నవభూమి** : గ్రామం లోని మహిళలు స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి తగు తోడ్పాటు అందజేస్తామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు.మంగళవారం సాయంత్రం జయశ్రీ స్వయం సహాయక సంఘం నిర్వహిస్తున్న మాడుగుల హల్వా వ్యాపారం గురించి తెలుసుకునేందుకు ఆమె మాడుగుల వచ్చారు.ఈ సందర్భంగా ఆమె డ్వాక్రా సంఘం మహిళలతో మాట్లాడారు , ఈ సందర్భంగా జయశ్రీ స్వయం సహాయక సంఘం ప్రతినిధి దాసరి ఉజ్వల హల్వా తయారీ గురించి తెలియజేసి , వాటి అమ్మకాలు గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు డ్వాక్రా మహిళలు గ్రామ నాయకులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యేకు స్వామి వార్ల వస్త్రాలు బహుకరణ



**మడకశిర,డిసెంబర్ 25, నువభూమి:**మడకశిర శాసనసభ్యులు,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజుకు ఆలయ అర్చకులు స్వామివారి పట్టు వస్త్రాలను బహుకరించారు. ఇట్టివల భక్తరహల్లి లో కొలువుదీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి జిల్లెడగుంట శ్రీఆంజనేయ స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుంచి 19 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివార్లకు ఆలయ కమిటీ సమర్పించిన పొట్టు వస్త్రాలకు అర్చకులచే విశేషమైన పూజలు అందుకున్నాయి. స్వామివార్ల పాదాల చెంత విశేష పూజలు అందుకున్న వస్త్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు వారి నివాసానికి వెళ్లి స్వామివారికి అర్పించిన పట్టు వస్త్రాలను తీర్థ ప్రసాదాన్ని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం బ్రహ్మోత్సవాలు జరిగిన తీరుపై ఎమ్మెల్యే ఆలయ కమిటీ వారిని ఆరా తీశారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఆలయంలో అభివృద్ధి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.

# రొళ్ల ఎస్సైగా వీరాంజనేయులు



**మడకశిర,డిసెంబర్25,నవభూమి** రొళ్ల మండలం నూతన ఎస్సైగా వీరాంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రాజశేఖర్ పట్నం మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో వీరాంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ అసంఘిక కార్యకలాపాల పై గట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం



**మడకశిర,డిసెంబర్25, నవభూమి:** మడకశిర పట్టణంలోని మారుతి నగర్ శ్రీ అభయంజినేయ స్వామి దేవాలయం ఎదుట కె ఎస్ ఆర్ టి సి . బస్సు డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో ' బస్సు అదుపుతప్పి ఆటోను ద్విచక్ర వాహనన్ని ఢీకొట్టింది. ఆటో బోల్తాపడగా ద్విచక్ర వాహనదారుడు నారాయణప్ప అనే వ్యక్తిని బస్సు ఢీకొనడంతో అతని స్థానికులు మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.బస్సు డ్రైవర్ కు కూడా మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . ద్విచక్ర వాహనదారుడు నారాయణప్పకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హిందూపురంకు తరలించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

## నిర్మాణాల్లో నాణ్యత లోపాలను సహించేది లేదు

**మాడుగుల డిసెంబర్ 25 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నీ మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సందర్శించారు.ముందుగా ఆమె ఆసుపత్రిని పూర్తి గా సందర్శించి , ఆసుపత్రి అదనపు భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె నిర్మాణ ప్రతినిధులతో మాట్లాడుతూ 5 కోట్ల తో నిర్మిస్తున్న ఆసుపత్రి అదనపు భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందజేయాల న్నారు.అలా అని నిర్మాణం లో నాణ్యత లోపాలు ఉంటే సహించేది లేదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, ప్రభుత్వ అధికారులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు

**కుక్కునూరు(నవభూమి)డిసెంబర్ 25 :-** కుక్కునూరు మండల కేంద్రంలో లూథరన్ చర్చ్ నందు పాటలతో, చిన్నారుల డాన్సులతో దేవుని వాక్యంతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.క్రైస్తవ సోదరులు నూతన వస్త్ర ధరించుకొని భక్తిశ్రద్ధలతో దేవుని సన్ని చేరుకొని ఆరాధన జరుపుకున్నారు.స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు , ఎస్సై రామకృష్ణ లు గౌరవ అతిథులుగా విచ్చేసి పాస్టర్ గ్లోరీ విక్టోరియా ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి సిఐ , ఎస్సై లు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఉద్దేశించి సీఐ రమేష్ బాబు క్రీస్తు జననం కంటే ముందు క్రీస్తు జననం తర్వాత ఎంతో మార్పు ఉందని క్రైస్తవ అనేది మతం కాదు ప్రేమ కరుణ జాలిక నిదర్శనం అని ప్రభువు నమ్ముకొనుట వల్ల మనసుల్లో,ప్రేమ, అనురాగం,మంచి సేవా దృక్పథం మంచి నడవడిక,అందరితో రాగదేశాల లేకుండా మసులుకోవటం క్రైస్తవ లక్ష్యం అని తెలిపారు.సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం. క ,మంచి సేవా దృక్పథం మంచి నడవడిక,అందరితో రాగదేశాల లేకుండా మసులుకోవటం క్రైస్తవ లక్ష్యం అని తెలిపారు క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందాం.సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువు ఈ భూమి మీదకి వచ్చారు అన్నారు.క్రీస్తు మార్గాన్ని అనుసరించే క్రైస్తవులందరికీ ప్రేమపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు. ప్రేమ,శాంతి,క్షమ అనేవి ఏసు క్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలు. క్రీస్తుపై నమ్మకం ఉన్న విశ్వాసులందరూ. ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ, శాంతి ఉండాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పౌల్ రాజు,దార సంజీవరావు,పోతురాజు, మోషేయ్య,గరటం హరీష్,మైపా శ్రీనివాసన్,పొడపాటి సుబ్బారావు, పొడపాటి శ్రీను, క్రైస్తవ సోదరీ సోదరీమణులు, పోలీస్ సిబ్బంది, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ శాంతి,త్యాగాల ప్రతీక క్రిస్మస్ పండుగ

## కోసిగి మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కోసిగి.డిసెంబర్25(నవభూమి )** ప్రేమ, శాంతి, త్యాగాల కు ప్రతీక క్రిస్మస్ పండుగ అని కోసిగిలోను,మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చర్చి లలో పాస్టర్లు అన్నారు.బుదవారం నాడు క్రిస్మస్ పండుగ వేడుకలు కోసిగి తోపాటు, మండలపరిదిలోని గ్రామాలలో వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా క్రీస్తు జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా కేక్ లు కట్ చేశారు.అలాగే అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఇందులో పాస్టర్లు ప్రసంగిస్తూ విశ్వ మానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచి కారుణామయుడు, ప్రేమ మూర్తి యేసుక్రీస్తు తన భోధనలతో సర్వ మానవాళిని సన్మార్గంలో నడిపిన దయామయుడు యేసుక్రీస్తు అన్నారు.క్రిస్మస్ పండుగ అందరి జీవితాలలో సంతోషాన్నినింపాలని ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనీ వారు కోరారు.ఈ సందర్భంగా అన్ని చర్చిలను రంగుల రంగుల విద్యుత్ దీపాలతో ఎంతో శోభయంగా అలంకరించారు.అన్ని గ్రామాలలో క్రైస్తవులు స్టార్లు వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు.





# గ్రామాల్లో ఘనంగా దేవర పండుగ వేడుకలు









**కోసిగిడిసెంబర్25(నవభూమి)** కోసిగి మండల పరిధిలో ని అగసనూరు,సాతనూరు, దిద్ది,కోల్మ్ ను పేట, చింతకుంట, వందగల్లు, గ్రామాలలో దేవర పండుగ వేడుకలు బుధవారం నాడు ఘనంగా జరిగాయి.ఇందులో మంత్రాలయం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్. రామకృష్ణ రెడ్డి పాల్గొనడం జరిగింది.దేవర జరిగిన అన్నిగ్రామాలలో గ్రామ దేవతలకు ఆలయ అర్చకుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు రైతులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ఆరోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సర్వేజనా సుఖినోభవంతు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల నాయకులు ముత్తిరెడ్డి పల్లెపాడురామిరెడ్డి జ్ఞానేష్,తోవీ రామకృష్ణ. నాడిగెని అయ్యన్న, తాయన్న, చింతలగేని నర్సిరెడ్డి, సొట్టయ్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాడుగులలో ఘనంగా అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

**మాడుగుల డిసెంబర్ 25 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణ లో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గురించి గుర్తుచేసుకున్నారు.భారత ప్రధాని గా బాధ్యతలు నిర్వర్తించినప్పుడు దేశంలో జాతీయ రహదారుల విస్తరణకు వాజపేయి శ్రీకారం చుట్టారు అని అన్నారు.ఆయనే రహదారులు , రవాణ సౌకర్యాలు మెరుగు పరిచారని తెలిపారు.ఈ కార్యక్రమం లో కూటమి పార్టీలు పాల్గొన్నాయి.



# రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కొత్తపేట డిసెంబర్ 25( నవభూమి విలేఖరి):** మండలం మందపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధరణాల రామకృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ సంప్రోక్షణ కార్యక్రమం





**మాడుగుల డిసెంబర్ 25 నవభూమి**: మండల కేంద్రం మాడుగుల లో శ్రీ వేణుగోపాల్ స్వామి వారి ఆలయం లో ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభానికి దాతలు సహకారం తో ఇత్తడి తొడుగు ను ఆలయ కమిటీ ఆధ్వర్యం లో అమర్చారు.బుధవారం తెల్లవారు జామున 4.20 నిమిషాలకు ఆలయం లో ధ్వజ స్తంభానికి సంప్రోక్షణ కార్యక్రమం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పుట్టా బలరాం , పాలకుర్తి సుభాష్ , కె.గణేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మగటపల్లిలో ఘనంగా వాజ్ ఫెయి జయంతి వేడుకలు

**మామిడికుదురు .డిసెంబర్28. నవభూమి** .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మగటపల్లి బిజెపి సీనియర్ నాయకులు నక్క త్రిలోచనారావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు బుధవారం కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ సీనియర్ టిడిపి నాయకులు నామన రాంబాబు పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం దేశానికి వాజ్పేయి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి మహాలక్ష్మిరావు. సాదిక్.కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

